www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -356 శుక్రవారం 3 ఏప్రిల్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## రాజ్యసభలోనూ ఆమోదం

- వాకౌట్ చేసిన వైసీపీ
- అమరావతికి చట్టపరమైన భరోసా కల్పిస్తూ చట్టసవరణ బిల్లు
- రాజ్యసభలో చర్చ అనంతరం బిల్లుకు ఆమోదం
- ఇప్పటికే లోక్ సభలో బిల్లుకు ఆమోదం



2లో.

## 99 రోజుల ప్రణాళిక
# ఉద్యమంలా సాగాలి

- సేవకులుగానే ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం
- అన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌గా నిలపాలన్నదే సంకల్పం
- మీ సంపూర్ణ సహకారం కావాలి
- : సీఎం రేవంత్‌రెడ్డి సందేశం

**హైదరాబాద్ ఏప్రిల్ 2 (ప్రజావినికిడి):** రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల ప్రణాళిక సాధారణ కార్యక్రమం కాదుడ ఒక దీక్ష అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. అది ఒక ఉద్యమంలా సాగాలని ఆకాంక్షించారు. పాలకులుగా కాకుండా సేవకులుగానే తాము ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని తెలిపారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలపాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని పునరుద్ఘాటించారు. అందుకు మీ సంపూర్ణ సహకారం కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రజలకు సందేశం పంపారు. దాన్ని గ్రామ సభల్లో అధికారులు



చదివి వినిపించనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తన సందేశంలో ఇలాడ. 'ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండేండ్ల మూడునెలలైంది. ఎన్నో ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూడగత పాలకుల తప్పిదాలను సరిచేస్తూడ సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోంది. మేం పాలకులం కాదుడసేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర

మిగతా 2లో.



## జ్యుడీషియల్ అధికారుల నిర్బంధంపై సుప్రీంకోర్టు ఆగ్రహం



**న్యూఢిల్లీఏప్రిల్ 2 (ప్రజావినికిడి):** పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ..ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) విధుల్లో ఉన్న జ్యుడీషియల్ అధికారులను నిర్బంధించిన ఘటనపై సుప్రీంకోర్టు గురువారం

మిగతా 2లో.

## తెలంగాణకు కిషన్‌రెడ్డి
# తీరని ద్రోహం

- ఏపీకి ఏడు మండలాల అప్పగింత పాపం వారిదే
- పునర్విభజన చట్టానికి సవరణ చేసిందే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు చరిత్రను వక్రీకరించడం దుర్మార్గం : మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ ఏప్రిల్ 2 (ప్రజావినికిడి):** తెలంగాణకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మొదటి నుంచీ ద్రోహం చేస్తున్నారనీ, ఉద్యమ సమయంలోనూ తన పదవికి రాజీనామా చేయకుండా తప్పించుకు తిరిగారని మాజీ మంత్రి టి.హరీశ్‌రావు విమర్శించారు. పునర్విభజన చట్టానికి సవరణ చేసి ఏపీకి ఏడు మండలాలను అక్రమంగా కట్టబెట్టింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని ఎత్తిచూపారు. పునర్విభజన చట్టంలో ఉంది కాబట్టే ఏపీకి ఏడు మండలాలు అప్పగించాల్సి వచ్చిందని

మిగతా 2లో.



## హర్మూజ్ మార్గం
# పునరుద్ధరణే లక్ష్యం..

- 35 దేశాలతో భేటీకి భారత్ హాజరు
- హర్మూజ్ జలసంధి సంక్షోభంపై యూకే ఆధ్వర్యంలో 35 దేశాల సమావేశం
- ఈ కీలక భేటీకి భారత్‌ను ఆహ్వానించిన యునైటెడ్ కింగ్‌డమ్
- వర్చువల్ సమావేశానికి హాజరుకానున్న భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ



**న్యూఢిల్లీ ఏప్రిల్ 2 (ప్రజావినికిడి):** ఇజ్రాయెల్, అమెరికా దాడుల నేపథ్యంలో ఇరాన్ మూసివేసిన హర్మూజ్ జలసంధి సంక్షోభం అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ ఇంధన రవాణాలో కీలకమైన ఈ మార్గాన్ని తిరిగి తెరిపించేందుకు యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) నడుం బిగించింది. ఇందులో భాగంగా 35 దేశాలతో నిర్వహిస్తున్న అత్యవసర సమావేశానికి భారత్‌ను కూడా ఆహ్వానించింది. గురువారం వర్చువల్‌గా జరిగే ఈ భేటీలో భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ పాల్గొంటారని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి

మిగతా 2లో.

## తెలంగాణలో 2 లక్షల కొత్త పెన్షన్లు..

- రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం
- చేయూత కింద 2 లక్షల కొత్త పెన్షన్లకు ప్రభుత్వం ఆమోదం
- బడ్జెట్‌లో రూ.233 కోట్లు కేటాయించిన రేవంత్ సర్కార్
- మూడేళ్లుగా పేరుకుపోయిన 12 లక్షలకు పైగా దరఖాస్తులు



2లో.

## గ్రామీణాభివృద్ధికి కేంద్రం పెద్దపీట

- పంచాయితీ నిధుల విడుదలే సాక్ష్యం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్ 2 (ప్రజావినికిడి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు 2025-26 సంవత్సరానికి

మిగతా 2లో.

## శాశ్వత పరిష్కారం
# కోసమే భూభారతి

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- -ఆమనగల్‌లో సమీకృత భూభారతి పోర్టల్ ప్రారంభం



2లో.

## 2047 నాటికి రాష్ట్రాన్ని నం.1 చేస్తాం : సీఎస్



2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# 99 రోజుల ప్రణాళిక ఉద్యమంలా సాగాలి

**మొదటిపేజీ తరువాయి**

బిందువుగా నిత్యం శ్రమిస్తున్నాం.

ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుంటున్నాం. ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు మీ ఆమోదం, మద్దతు ప్రకటించారు. మీరు ఇచ్చిన ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయి. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదుడప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది మా సంకల్పం. ఆ ఉద్దేశంతోనే 'ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక' పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం. మార్చి 6 నుంచి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగాలి. ఊరూ వాడా సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలి. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి.

మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు సౌకర్యం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలి. 'తెలంగాణ రైజింగ్- 20472 విజన్‌తో ఆర్థికంగానే కాక, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్‌గా నిలపాలన్నది మన సంకల్పం. ఈ సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. క్యూర్, ప్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని వర్గీకరించుకున్నాం. వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా మనం ఎదగాలి. ఈ 99 రోజుల కార్యాచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు. ఒక దీక్ష. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటై, దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి. ఇదే నా కల. ఆ కలను సాకారం చేయడంలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలి. మీ అందరి సహకారం కావాలి' అని ప్రజలను కోరారు.



## ఫ్యూచర్ సిటీలో పనులు పరిశీలించిన సిఎం రేవంత్

: కేరళలో ఎన్నికల ప్రచారం ముగించుకుని వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి, ఫ్యూచర్ సిటీపై దృష్టి సారించారు. గరువారం అధికారులతో కలసి ఆయన ఫ్యూచర్ సిటీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఫ్యూచర్ సిటీలో ఎఫ్‌సిడిఎ కార్యాలయం, స్కిల్స్ యూనివర్సిటీ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. సిఎం వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. కె. రామకృష్ణారావు తదితరులు ఉన్నారు.

# రాజ్యసభలోనూ ఆమోదం

**న్యూఢిల్లీ ఏప్రిల్ 2 (జర్నలిస్ట్ వార్త):** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు రాజ్యసభలోనూ ఆమోదం లభించింది. దీంతో ఈ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభల ఆమోదముద్ర ప్రక్రియ ముగిసింది. అనంతరం ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతికి పంపనుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తరువాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. గురువారం రాజ్యసభలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రారు బిల్లును ప్రవేశపెట్టనున్నారు. అనంతరం రాజ్యసభ చైర్మన్ సిపి రాధాకృష్ణన్ ఈ బిల్లుపై చర్చకు అనుమతి ఇచ్చారు. ఈ చర్చలో 11 పార్టీలు నుంచి 18 మంది సభ్యులు పాల్గొన్నారు. అయితే వైసిపి రాజ్యసభలో కూడా బిల్లును వ్యతిరేకించి సభ నుంచి వాకౌట్ చేసింది.

### నాడు హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు కృషి చేశారు: తెలంగాణ బీజేపీ ఎంపీ

దూరదృష్టి గల నాయకుడిగా ఆనాడు హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబునాయుడు కృషి చేశారని, విభజన తర్వాత ఏపీకి అమరావతి రాజధానిగా సంకల్పం తీసుకుని ముందుకు సాగుతున్నారని తెలంగాణ బీజేపీ నాయకుడు, రాజ్యసభ ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు. అమరావతికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారని, రెండు రాష్ట్రాల అభివృద్ధికి ఎన్డీయే కట్టుబడి ఉందని అన్నారు. అమరావతి చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు.వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం వికసిత్ రాజధాని అవసరమని ఆయన అన్నారు. రాజధాని అమరావతి కోసం 29 వేలమంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని గుర్తు చేశారు. భవ్య రాజధాని కోసం ఏపీ ప్రజలు కలలు కన్నారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్పం సాకారమయ్యేందుకు వికసిత్ ఆంధ్ర నిర్మాణం అవశ్యమన్నారు. రాజధాని అవసరమని, కానీ జగన్ తన హయాంలో మూడు ముక్కలాడి రైతులు, మహిళలను ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు.

రాజధాని కోసం చాలాకాలంగా పోరాడిన మహిళలకు, రైతులకు ఆయన శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. అమరావతి బిల్లు కోసం దేశం మొత్తం ఆసక్తిగా చూస్తోందని అన్నారు. తెలుగు వారికి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావాలని నాడు పొట్టి శ్రీరాములు 58 రోజులు నిరాహార దీక్ష చేసినా, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించలేదని మండిపడ్డారు. ఆంధ్ర రాష్ట్రం కోసం ఆయన ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు. ఆయన మరణానంతరం ప్రభుత్వం స్పందించి ఆంధ్ర రాష్ట్రం ఇచ్చిందని అన్నారు

# శాశ్వత పరిష్కారం కోసమే భూభారతి

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి -ఆమనగల్‌లో సమీకృత భూభారతి పోర్టల్ ప్రారంభం**

**ఆమనగల్,ఏప్రిల్ 2 (ప్రజావినికిడి):** రైతులకు అన్ని విధాలా భద్రత కల్పించే విధంగా గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి స్థానంలో సమీకృత భూ భారతిని అమల్లోకి తెచ్చామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి సమీకృత భూభారతి పోర్టల్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో 99 రోజుల కార్యాచరణతో 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ ఉన్న ఆధార్ నంబర్ లాగా భూమి కలిగిన ప్రతి రైతుకూ సర్వేనెంబర్‌తో అనుసంధానం చేస్తూ భూధార్ నెంబర్ కేటాయిస్తామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ శాఖను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేశామన్నారు. అందుకోసం 10,572



గ్రామాలకు వీఆర్‌ఏలను నియమించినట్టు తెలిపారు. సర్వే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో రెండు దశల్లో దాదాపు 6వేల మంది లైసెన్సులు కలిగిన సర్వేయర్‌లను నియమించినట్టు చెప్పారు. భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ జరిగే సమయంలోనే అట్టి సర్వే నంబర్‌కు సంబంధించిన మ్యాప్‌తో కూడిన సరిహద్దులు ఉంటాయని తెలిపారు. అనంతరం పలువురు లబ్దిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యేతో కలిసి మంత్రి ప్రారంభించారు.

**మరో 3,500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి : ఎమ్మెల్యే**

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని, అందులో 80 శాతం ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, నియోజకవర్గానికి అదనంగా మరో 3500 ఇండ్లు కేటాయించాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. అదేవిధంగా ఆమనగల్‌లో ఆర్డీఓ, ఆర్టీఓ, రిజిస్ట్రేషన్, ఎస్టీఓ తదితర ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సెక్రెటరీ లోకేష్‌కుమార్, జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, విద్యాశాఖ అధికారి సుశీంద రావు, ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ ముదిరాజ్, మున్సిపల్ చైర్మెన్ పత్యనాయక్, పీసీబీ సభ్యులు బాలాజీసింగ్, టీపీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్ ఫయ్యూమ్ ఖాద్రీ, మున్సిపల్ కమిషనర్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధికి కేంద్రం పెద్దపీట

**మొదటిపేజీ తరువాయి**

సంబంధించిన మొదటి విడత నిధులు విడుదలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీల కోసం రూ.619.85 కోట్లు విడుదల చేయడాన్ని స్వాగతించారు కేంద్ర మంత్రి. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్' మంత్రాన్ని అక్షరాలా ఆచరణలో పెడుతూ ప్రతి గ్రామం సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు. కేంద్రం విడుదల చేసిన రూ.619.85 కోట్ల నిధుల్లో రూ.371.91 కోట్లు టైడ్ గ్రాంట్, రూ.247.94 కోట్లు అన్ టైడ్ గ్రాంట్ కింద ఉన్నాయన్నారు. టైడ్ గ్రాంట్ నిధులతో గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి, వర్షపు నీరు సంరక్షణ, ప్రజల జీవన ప్రమాణాల పెంపు వంటి అనేక పనులు చేయవచ్చున్నారు. అన్ టైడ్ గ్రాంట్ నిధులను మాత్రం స్థానిక అవసరాలకు అనుగుణంగా గ్రామ సభల్లో నిర్ణయం తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకోవచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం.. గ్రామీణ స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులు కేంద్రం నుంచి రాష్ట్రాలకు అందిన వెంటనే ఆయా రాష్ట్రాల ఆర్థిక శాఖలు 10 పని దినాలలోపు సంబంధిత గ్రామ పంచాయతీలకు నిధులను వెంటనే బదిలీ చేయాల్సి ఉంటుంది. అంతకుమించి ఆలస్యం జరిగితే రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర పథకాల కోసం తీసుకున్న మార్కెట్ రుణాలు/రాష్ట్ర అభివృద్ధి రుణాల(÷ూఆఒ)పై చెల్లిస్తున్న వడ్డీ రేటు ప్రకారం గ్రామ పంచాయతీలకు వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుంది. అలాగే కేంద్రం విడుదల చేసిన నిధులకు సమానంగా మ్యాచింగ్ గ్రాంట్లు విడుదల చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు.తాజాగా 2025-26కు సంబంధించి రూ.619.85 కోట్లను మొదటి విడత కింద విడుదల చేసింది. ఇక, 16 ఆర్థిక సంఘం కింద 2026-27 నుంచి 2030-31 మధ్య కాలంలో తెలంగాణలోని గ్రామ పంచాయతీలు రూ.9,968 కోట్లను గ్రాంట్ రూపంలో కేంద్రం నుంచి పొందనున్నాయి.

తెలంగాణ ప్రభుత్వం సకాలంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించని కారణంగా.. రెండేళ్ల పాటు (2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన) నిధులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగిన తర్వాత కేంద్రం వాటిని విడుదల చేసింది. తాజాగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడత నిధులనూ కేంద్రం విడుదల చేసింది. గతంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించాయి. అయినప్పటికీ.. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించగానే నిధులను విడుదల చేసింది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలను రేండెళ్లపాటు నిర్వహించకుండా స్పెషల్ ఆఫీసర్ల పాలనతో రాష్ట్ర ప్రభుత్వం నెట్టుకొచ్చింది. ఇకపైనా ఎప్పటికప్పుడు యుటిలైజేషన్

సర్టిఫికెట్లు సమర్పిస్తే తదనుగుణంగా నిధులను విడుదల చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అంటూ ప్రకటన జారీ చేశారు.

# హర్మూజ్ మార్గం పునరుద్ధరణే లక్ష్యం..

**మొదటిపేజీ తరువాయి**

రణధీర్ జైస్వాల్ ధ్రువీకరించారు.

భారత ఇంధన భద్రతకు హర్మూజ్ జలసంధి అత్యంత కీలకం. దేశం దిగుమతి చేసుకునే ముడి చమురులో 40శాతం, ద్రవీకృత సహజ వాయువు (ాచీ+)లో 50శాతం, ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ూా+)లో 80శాతానిపైగా ఈ మార్గం గుండానే రవాణా అవుతుంది. ఈ నేపథ్యంలో భారత నౌకల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఇరాన్‌తో పాటు ఇతర సంబంధిత దేశాలతో చర్చిస్తున్నామని జైస్వాల్ తెలిపారు. ఈ చర్చల ఫలితంగానే గత కొన్ని రోజుల్లో ఆరు భారత నౌకలు సురక్షితంగా జలసంధిని దాటగలిగాయని ఆయన వివరించారు.

ఈ సంక్షోభంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్యంగా స్పందించారు. గతంలో జలసంధిని తెరిపించడం తన ప్రాధాన్యత అని చెప్పిన ఆయన, బుధవారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ప్లేటు ఫిరాయించారు. "మీ చమురు మీరే తెచ్చుకోండి. మీ కోసం మీరు పోరాడటం నేర్చుకోండి. అమెరికా ఇకపై మీకు సహాయం చేయదు" అంటూ యూకే వంటి మిత్రదేశాలకు ఆయన సూచించారు. ఇరాన్‌ను ఇప్పటికే దెబ్బతీశామని, కష్టమైన భాగం పూర్తయిందని ట్రంప్ పేర్కొన్నారు.

మరోవైపు యూకే ప్రధాని కీర్ స్టార్మర్ మాత్రం ఈ విషయంలో వెనక్కి తగ్గలేదు. ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, యూఏఈ సహా 35 దేశాలు సముద్ర భద్రత పునరుద్ధరణకు కలిసి పనిచేయడానికి అంగీకరించాయని ప్రకటించారు. నౌకాయాన స్వేచ్ఛను పునరుద్ధరించడం, చిక్కుకుపోయిన నౌకలు, సిబ్బంది భద్రతను పటిష్టం చేయడం, కీలక సరుకుల రవాణాను తిరిగి ప్రారంభించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తామని తెలిపారు. యూకే విదేశాంగ కార్యదర్శి వైవెట్ కూపర్ అధ్యక్షతన జరిగే ఈ భేటీ అనంతరం, తదుపరి కార్యాచరణపై అధికారులు చర్చిస్తారని సమాచారం.

# తెలంగాణలో 2 లక్షల కొత్త పెన్షన్లు.. రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్,ఏప్రిల్ 2 (ప్రజావినికిడి):**

తెలంగాణలో కొత్త పెన్షన్ల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న లక్షలాది మందికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. చేయూత పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా 2026-27 వార్షిక బడ్జెట్‌లో రూ.233 కోట్లను కేటాయించడంతో, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు రంగం సిద్ధమైంది. అయితే, ఇప్పటికే పేరుకుపోయిన లక్షలాది దరఖాస్తుల నుంచి అర్హులను గుర్తించడం అధికారులకు పెను సవాల్‌గా మారనుంది.

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీలలో 42.23 లక్షల మంది నెలనెలా చేయూత పెన్షన్లు పొందుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులు, హెచ్‌ఐవీ, బోదకాలు బాధితులకు నెలకు రూ.2,016 చొప్పున ప్రభుత్వం అందిస్తోంది. దివ్యాంగులకు మాత్రం పెన్షన్‌ను రూ.4,016గా ఇస్తున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో 2 లక్షల మంది కొత్తగా చేరనున్నారు. గత మూడేళ్లుగా బోదకాలు, డయాలసిస్ బాధితులకు తప్ప కొత్తగా ఎలాంటి పెన్షన్లు మంజూరు కాకపోవడంతో అర్హులైన వారు తీవ్ర నిరాశలో ఉన్నారు.ఈ నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 లక్షలకు పైగా దరఖాస్తులు ప్రభుత్వానికి చేరి పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల బడ్జెట్‌లో కొత్త పెన్షన్ల ప్రకటన వెలువడిన తర్వాత, ఫిబ్రవరి 20 నుంచి ప్రజావాణి వంటి కార్యక్రమాల ద్వారా దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు, గురువారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభల్లో కూడా భారీగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.ప్రభుత్వం ఆమోదించినవి 2 లక్షల పెన్షన్లు కాగా, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్య 12 లక్షలు దాటింది. వీటిలో వృద్ధాప్య పింఛన్ కోసం 4 లక్షలు, వితంతు, ఒంటరి మహిళల కోటాలో 3.5 లక్షలు, గీత, చేనేత కార్మికుల విభాగంలో 3 లక్షలు, దివ్యాంగుల పింఛన్‌కు 72 వేల దరఖాస్తులు ఉన్నాయి. ఈ భారీ సంఖ్య నుంచి కేవలం 2 లక్షల మంది అత్యంత అర్హులను ఎంపిక చేసేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు త్వరలోనే పటిష్టమైన వడపోత కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం ప్రభుత్వానికి కత్తిమీద సాములా మారింది.

# జ్యుడీషియల్ అధికారుల నిర్బంధంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

**మొదటిపేజీ తరువాయి**

నాడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) లేదా జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ)తో దర్యాప్తు చేపట్టాలని ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేసింది. బెంగాల్‌లో ప్రతి ఒక్కరూ రాజకీయ భాషే మాట్లాడుతున్నారని విచారణ సందర్భంగా భారత ప్రధానన్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ సూర్యకాంత్ అసహనం వ్యక్తం చేశారు. 'తప్పు ఎవరు చేస్తున్నారో మాకు తెలియదనుకుంటున్నారా? ఈ ఘటనను తెల్లవారుజామున 2 గంటల వరకు పర్యవేక్షిస్తూనే ఉన్నా. ఇది చాలా దురదష్టకరం' అని ఆయన అన్నారు. ఈ ఘటనపై పలువురు రాష్ట్ర అధికారులకు న్యాయస్థానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. జ్యుడీషియల్ అధికారుల భద్రత కల్పించడంతో పాటు 'సర్' ప్రక్రియకు ఆటంకం కలగకుండా ఉండేందుకు కేంద్ర బలగాలను మోహరించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. అసలేం జరిగిందంటే..ఎస్‌ఐఆర్ పేరుతో పెద్దఎత్తున ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మాల్దా జిల్లాలో బుధవారం ఆందోళనలు జరిగాయి. ఇక్కడ సర్ విధుల్లో ఉన్న ఏడుగురు జ్యుడీషియల్ అధికారులను సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఆందోళనకారులు నిర్బంధించారు. సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత అక్కడికి చేరుకొని అధికారులను రక్షించారు. అడ్డుకున్న ఆందోళనకారులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. నిర్బంధానికి గురైన వారిలో ముగ్గురు మహిళా అధికారులు కూడా ఉన్నారు. ఇదే అంశంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ ఈ విషయంలో తాను చేసేదేమీ లేదని తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిశానిర్దేశంలో కీలుబొమ్మగా నడుస్తున్న ఎన్నికల సంఘమే ప్రస్తుతం రాష్ట్రంలో పాలనా వ్యవహారాలు చూస్తోందని, ఈ ఘటనలకు ఇసిదే బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.

## తెలంగాణకు కిషన్‌రెడ్డి తీరని ద్రోహం

**మొదటిపేజీ తరువాయి**

రాజ్యసభలో కిషన్‌రెడ్డి మాట్లాడటాన్ని ఆక్షేపించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ఆత్మగౌరవాన్ని కిషన్‌రెడ్డి కించపర్చారని విమర్శించారు. కాళేశ్వరం పై రేవంతు చేస్తున్న దుష్ప్రచారాన్ని వల్లెవేస్తూ కిషన్‌రెడ్డి విషం కక్కుతున్నారని పేర్కొన్నారు.2014లో తెలంగాణలో 1.31 కోట్ల ఎకరాల సాగు విస్తీర్ణం ఉండగా..2023 నాటి అది 2.2 కోట్ల ఎకరాలకు పెరిగిందని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా చెప్పింది వాస్తవం కాదా? అని నిలదీశారు. ఆనాడు కాళేశ్వరంపై ప్రశంసలు కురిపించి నేడు రాజకీయ లబ్ది కోసం అబద్దాలు మాట్లాడటమేంటని ప్రశ్నించారు. పంట పొలాల్లో పారుతున్న కాళేశ్వరం జలాలను చూపించేందుకు తాను సిద్ధమనీ, వచ్చే దమ్ము మీకు ఉందా? అని కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ జేబులో నుంచి ఖర్చుపెట్టారా? అని కిషన్‌రెడ్డి అనటాన్ని తప్పుబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ రహదార్లు, ప్రాజెక్టులకు మీ సొంత పైసలు ఖర్చు పెడుతున్నారా? అని నిలదీశారు. రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలనీ, తెలంగాణకు నిధులు కేటాయించాలని తమ ఎంపీ సురేశ్‌రెడ్డి హుందా ప్రశ్న అడిగితే కిషన్‌రెడ్డి వ్యర్థ రాజకీయ ప్రేలాపనలకు పాల్పడ్డారని విమర్శించారు. 8 మంది బీజేపీ ఎంపీలు, 8 బీజేపీ కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణకు ఏం తెచ్చారని ప్రశ్నించారు.

## 2047 నాటికి రాష్ట్రాన్ని నం.1 చేస్తాం: సీఎస్

**మహేశ్వరం ఏప్రిల్ 2 (ప్రజావినికిడి):** 2047-విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ ప్రభుత్వ ప్రగతి పాలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక- 99 రోజుల కార్యక్రమం'లో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరులో గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకు కలెక్టర్‌తో కలిసి హాజరైన రామకృష్ణారావు.. రాష్ట్ర గీతాన్ని ఆలపించి ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పకడ్బందీగా లబ్ధిదారులకు చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా కల్యాణలక్ష్మి చెక్కులు, దివ్యాంగులకు ట్రై స్కూటీలను సీఎస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

# సమస్యలు ఏమైనా ఉంటే చెప్పండి పరిష్కరిస్తాం

## దూసకల్ గ్రామ సర్పంచ్ ,వార్డు నెంబర్స్

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ఫరూక్ నగర్ మండల్ దూసకల్ గ్రామంలో ప్రణాళికలో భాగంగాదూసకల్ గ్రామ సెక్రటరీ,సర్పంచ్, వార్డ్ నెంబర్స్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొని తమ సమస్యలు అధికారుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కొరకు ఎల్లప్పుడూ ముందుంటామని ప్రతి సమస్య ను పరిష్కరిస్తానని అన్నారు.గ్రామ అభివృద్ధి తమకు ముఖ్యమని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.గ్రామ వాసులతో మమేకమై వారికీ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసే విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ ప్రజా ప్రణాళిక లో భాగంగా ఎవరైనా రేషన్ కార్డ్స్, దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు అధికారులు, నాయకులు



పాల్గొన్నారు.గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తూ అభివృద్ధి పనులు తొందరగా పూర్తవాలని కోరుకున్నారుఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు,



అధికారులు,గ్రామ పెద్దలు యువకులు హాజరయ్యారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని గ్రామ ప్రజలు సూచించారు.

## దుసకల్ గ్రామం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**దూసకల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి గ్రామ సెక్రెటరీ అలాగే సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్స్ ఆశ వర్కర్ హాజరయ్యారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు గృహ సౌకర్యం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ప్రతి కుటుంబం సొంత ఇంట్లో సంతోషంగా జీవించాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఇల్లు అనేది కేవలం నివాస స్థలం మాత్రమే కాకుండా కుటుంబ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. తమ కలల ఇల్లు నెరవేరినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

## ఉప్పల్ విద్యుత్ ఎస్ఈ కార్యాలయం ముందు

# ఆర్టిజన్ కార్మికుల వంట-వార్పు

**ఉప్పల్, (ప్రజావినికిడి):**
తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల్ లోని సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయం ముందు ఆర్టిజన్ కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా చేసి వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. హబ్సిగూడ సర్కిల్ పరిధిలోని హబ్సిగూడ, కీసర,సైనిక్ పురి డివిజన్ల నుండి అయిదు వందల మంది విద్యుత్ కార్మికులు ఆందోళనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి 1104 యూనియన్ ప్రాంతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, కార్యదర్శి నిరంజన్ రెడ్డి,327 యూనియన్ ప్రాంతీయ అధ్యక్షుడు ఎండి. జహంగీర్, కార్యదర్శి సి. ప్రతాపరెడ్డి లు ముఖ్య అతిధులుగా హజరై ఆర్టిజన్ కార్మికులకు సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్టిజన్ కార్మికులకు ఏపిఎస్ఈబి రూల్స్ ఇచ్చి కన్వర్షన్ చెయ్యాలనీ, ఆర్టిజన్ అనే పేరు తీసేసి అర్హతను బట్టి డిపార్ట్మెంట్ పోస్టులు జెఎల్ఎం,సబ్ ఇంజినీర్,ఎల్డీసీ పోస్టుల లోకి కన్వర్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీటర్ రీడింగ్ కార్మికులకు రెవెన్యూ క్యాషియర్లకు జీఓ నెం.11 ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ, టిజిఎస్పీడిసిఎల్ పరిధిలోని అన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించడమే కాకుండా 2026




పేరివిజన్ కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష , కార్యదర్శులు ఎంఎస్.రావు , వేణుగోపాల్ రెడ్డి, తుపాతి నర్సింహ, అనిల్ కుమార్, కిషోర్ రాజు, సాగర్,జెఎసి ఛైర్మన్ సిహెచ్. వెంకట్ రెడ్డి, కన్వీనర్ బి.రవి,
కో కన్వీనర్ క్రిష్టఫర్, నాయకులు నాగరాజు,బాబు, జానయ్య గౌడ్ , ఉపేందర్ రెడ్డి, సిద్దులు,సంగీత, రమాదేవి, శ్రీకాంత్,ఆదిత్య, నరేష్,శ్రీరాములు, టి.శ్రీనివాస్,టోపి శ్రీను,సయ్యద్ అజీముద్దీన్, జహంగీర్, మల్లారెడ్డి,సత్యం, ఆంజనేయులు, భరత్,రాజేందర్, ప్రసూన,మోహన్ రావు,ఎండి.జానీ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రలో మజ్జిగ పంపిణీ



**హిమాయత్ నగర్, (ప్రజావినికిడి):**
శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా శోభాయాత్రలో భాగంగా నారాయణగూడ ఎక్స్ రోడ్ వద్ద భక్తులకు కేశబోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో సుమారు 2000 మందికి పైగా భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఎండలో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు ఇది ఎంతో ఉపశమనం కలిగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షురాలు మాధవి నర్సింగ్ గౌడ్,శ్రీనివాస్, నరహరి,అర్జున్ సింగ్,తుల్జా రామ్, వాణి,సరిత, కవిత,బాలకృష్ణ గౌడ్,నవీన్,నవీన్ చంద్ర,వేణు గౌడ్, సాయి,కార్తిక్, రంజీత్,భాను రాజా గౌడ్,అనిల్ ముదిరాజ్, మహేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## న్యూ అశోక్ నగర్ శ్రీ సీతా రామాంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి



**ఉప్పల్,(ప్రజావినికిడి):**
సికింద్రాబాద్ వారాసిగూడ న్యూ అశోక్ నగర్ లోని శ్రీ సీతా రామాంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమాన్ని గత పది సంవత్సరాలుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామనీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీపతి సత్యనారాయణ , సురేష్ ,నాగరాజు, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చౌడమ్మగుట్ట లో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
హనుమంతుని జీవితం సమస్త మానవాళికి, ముఖ్యంగా నేటి యువతకు అత్యంత ఆదర్శప్రాయం అని షాద్ నగర్ ఏసిపి అన్నారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ సీతారాం హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి సేవలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హనుమంతుడు భక్తి,శక్తి,యుక్తి, మరియు నిశ్చలమైన సేవాభావానికి నిలువెత్తు రూపం అని, రామాయణంలో ఆయన పాత్ర, నిస్వార్థంతో కూడిన కార్యాచరణ, సవాళ్లను అధిగమించే విధానం ఎంతో స్ఫూర్తిదాయకం అని అన్నారు. హనుమంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు,ప్రమోద్,సునీల్ పంతులు ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం ఆకు పూజ మహా మంగళ హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణానికి చెందిన ఎల్కుర్తి నారాయణ వరలక్ష్మి దంపతులు వారి కుమారులు రామకృష్ణ, శ్రీనివాస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా అన్నదానం చేసిన ఎల్కుర్తి నారాయణ వరలక్ష్మి కుటుంబ సభ్యులను పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, జి.వసంతరావు,అన్నారం రఘు గౌడ్,గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్,లక్ష్మారెడ్డి,యాదగిరి,తులసి రామ్, రఘునందన్ రెడ్డి,సుప్ప నర్సింలు, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య,శంకరయ్య,వీఆర్వో బచ్చన్న,సుప్ప కృష్ణయ్య, పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్, జగన్,గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్,శ్రీనివాస్, రమేష్,రవి, హనుమంత్ రెడ్డి,రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య,భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మధురాపురం శ్రీశ్రీశ్రీ హనుమాన్ దేవాలయం లో

# హనుమాన్ విజయోత్సవం



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** ఫరూక్ నగర్ మండలం మధురాపురం గ్రామంలోనీ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ విజయోత్సవం సందర్భంగా అభిషేకము సింధూరం అలంకరణ చేసి ఘనంగా పూజలు జరిగాయి. తదుపరి దేవాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగింది పూజలో పాల్గొన భక్తులు శ్రీ హనుమాన్ దేవాలయం ఛైర్మన్ టంగుటూరి మధుసూదన్ రావు,మాజీ జడ్పీటీసీ పి. వెంకట్ రాంరెడ్డి, శ్రీధర్ రెడ్డి,బుచ్చిరెడ్డి,
మాదాసి కురువ షాద్ నగర్ అధ్యక్షులు వితలయ్య,సుదర్శన్ చారి, రామచంద్రయ్య గౌడ్,శ్రీశైలంగౌడ్, బుగ్గయా ముదిరాజ్, రామస్వామి కురవ,జగన్నాథశీగౌడ్,జంగయ్య ముదిరాజ్,హరీష్ చారి మధుసూదనాచారి,చందా గౌరీ శంకర్,విట్టలయ గౌడ్,సింధం రవి, శివకుమార్,రాజు గౌడ్,అర్చకులు సుమంత్ పంతులు,వినోద్ పంతులు మహిళలు యువకులు గ్రామపెద్దలు పాల్గొనీ హనుమాన్ విజయోత్సవాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# హిందూ వాహిని ఆధ్వర్యంలో

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర..

### పాల్గొన్న బిజెపి నాయకులు..

**కుత్బుల్లాపూర్,(ప్రజావినికిడి):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో హనుమాన్ జయంతి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట సాలసార్ హనుమాన్ టెంపుల్ నుండి ఐ.డి.పి.ఎల్ చౌరస్తా వరకు నిర్వహించిన శోభయాత్ర లో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు వారితో పాటు రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి,మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి ,నందనం దివాకర్,బక్క శంకర్ రెడ్డి,ఎమ్మెస్ వాసు,జె కె శేఖర్ యాదవ్ గరిగె శేఖర్,యువ నాయకులు రావుల పృథ్వి సాయి నాథ్ నేత, సౌరబ్,భరత్ కుమార్,మురళి కృష్ణ,మంజునాథ్ తదితర బిజెపి నాయకులు హిందు వాహిని కార్యకర్తలు హిందూ బంధువులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# జన క్షేత్రంలో ప్రజా పాలన





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** మున్సిపాలిటీ పరిధిలోని వార్డులను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం గురువారం పట్టణంలో వేగంగా కొనసాగింది. మున్సిపల్ పరిధిలోని మొత్తం 28 వార్డుల్లో అధికారులు ప్రణాళికాబద్ధంగా వార్డు సభలను నిర్వహించి,స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ప్రజల ముంగిటకే పాలనను తీసుకెళ్లి, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను నేరుగా తెలుసుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు. పట్టణంలోని 6వ వార్డు కౌన్సిలర్ రాజు నాయక్ ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో వార్డు సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఆర్ అండ్ బి ఈ ఈ,స్పెషల్ ఆఫీసర్ పి.రమేష్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ సందర్భంగా వార్డులోని ప్రతి గల్లీలో ఉన్న సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తెచ్చారు. సభలో పాల్గొన్న కాలనీవాసులు ప్రధానంగా మౌలిక వసతుల కల్పనపై విన్నవించుకున్నారు.వార్డులో ఓపెన్ డ్రైనేజీ వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను, దోమల ముప్పును వివరించారు. వార్డు సుమారు 3కిలోమీటర్లు పైగా ఉండటం,కొత్త కాలనిలలో కొత్తగా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని, నూతనంగా నల్లా కనెక్షన్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే కాలనీలోని పార్కులను అభివృద్ధి చేసి, ప్రజల భద్రత నిమిత్తం ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని గట్టిగా విన్నవించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులపై మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆమె మాట్లాడుతూ,
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా వార్డుల వారీగా సమస్యల జాబితాను సిద్ధం చేస్తున్నాం.ప్రజలు కోరిన విధంగా డ్రైనేజీ,సీసీ రోడ్ల వంటి పనులకు ప్రాధాన్యత ఇచ్చి, నిధుల లభ్యతను బట్టి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడతాం..అని హామీ ఇచ్చారు. స్పెషల్ ఆఫీసర్ పి.రమేష్ మాట్లాడుతూ,
ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి వార్డు అభివృద్ధికి ప్రత్యేక నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వార్డు కౌన్సిలర్ రాజు నాయక్ మాట్లాడుతూ, షాద్ నగర్ పట్టణంలో 6వ వార్డు చాలా పెద్దగా ఉంటుందని,అభివృద్ధి పనులు సహితం చాలా బాగా జరుగుతున్నాయని,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహాయంతో గత రెండు ఏళ్లలో సుమారు 8కోట్ల పనులు జరిగాయాని,ప్రారంభం కావాల్సిన కొన్ని పనులను వెంటనే ప్రారంభించేలా చూస్తామన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరింత అభివృద్ధి జరిగేలా చూస్తామని, అందుకే ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళికలో భాగంగా నేడు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు సూచించిన అభివృద్ధి పనులు సహితం త్వరగా ప్రారంభించేలా చూస్తామని ఆయన ఈ సందర్భంగా వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లత శ్రీ శ్రీశైలం గౌడ్,వార్డు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వావిలాల మల్లేష్ సాగర్,కాలనీ పెద్దలు మనోహర్ రెడ్డి,కృష్ణారెడ్డి, కిరణ్ నాయక్,మున్సిపల్ సూపర్వైజర్ ఆర్.నరేష్,వార్డు ఇన్చార్జిలు సాయికిరణ్,రాజ్ కుమార్,వివిధ విభాగాల అధికారులు,పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** హనుమాన్ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని వివేకానంద కాలనీ, శ్రీనివాస కాలనీ, పరిగి రోడ్డులోని గల హనుమాన్ దేవాలయాలలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ హనుమంతుడు శ్రీరామునికి గొప్ప భక్తుడని,నమ్మకం బలం,ధైర్యానికి ప్రతీకని ఈ పండుగ మనకు భక్తి,వినయం,సేవాభావం నేర్పుతుందని,మనందరం కలిపి జరుపుకునే గొప్ప హిందూ పండుగని అన్నారు.ఈ వేడుకలలో మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి,పట్టణ కౌన్సిలర్లు అనితా రఘునాథ్ యాదవ్,బిఎస్ సుధీర్,పిల్లి శారద శేఖర్, మహదేవ్పూర్ సర్పంచ్ అనుషారవీందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య,వెంకట్రాంరెడ్డి,ఆకుల ప్రదీప్,నాయకులు అల్లాడ శేఖర్,శివ చారి,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్ హామీ



**షాద్నగర్,(ప్రజా వినికిడి):** మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు రతన్ కాలనీలో గురువారం వార్డు సభను ఘనంగా నిర్వహించారు.99 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ సభకు వార్డు కౌన్సిలర్ నడిగూడ అనిత రఘునాథ్ యాదవ్ ఆధ్వర్యం వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, వార్డులో పారిశుధ్యం,వృద్ధులకు పింఛన్లు, త్రాగునీటి సమస్యలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్,మాజీ కౌన్సిలర్ పుష్పమ్మ,ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్,చీపిరి రవి యాదవ్,కాలనీవాసులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి కి ప్రత్యేక పూజలు

### తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



**షాద్ నగర్,(ప్రజా వినికిడి):** పట్టణంలోని 15వ వార్డు ఆంజనేయస్వామి గుడి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించిన తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు.ఈ సందర్భంగా విశాల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హనుమంతుడిలా ధైర్యసాహసాలతో,నిస్వార్థ సేవాభావంతో,అపార సహనంతో జీవించాలని,మనిషిలోని భయాలను జయించి,సత్యం, ధర్మమార్గంలో ముందుకు సాగేందుకు హనుమంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ మనతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ భర్త సాదిక్,సీనియర్ నాయకులు జమృద్ ఖాన్,స్థానికులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ం

## అభయ ఆంజనేయస్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలోని జానంపేట శ్రీ అభయ ఆంజనేయస్వామిని స్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ,ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,కవి భాస్కరయోగి,లను సన్మానించిన ఆలయ ధర్మకర్తలు కమ్మదనం సుధాకర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో 12వ వార్డ్ కౌన్సిలర్ దిలీప్,ప్రదీప్ మరోటియా,భరత్ లాహోటి,రాజేశ్వర్,చారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలతో అభివృద్ధికి బాటలు





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఫారుక్ నగర్ మండలంలోని వెల్ జర్ల గ్రామంలో గ్రామ పాలకవర్గం సభ్యుల ఆధ్వర్యంలో "గ్రామ సభ " కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్,ఉప సర్పంచ్ వెంకటేష్,పోలీస్ డిపార్ట్మెంట్ బిచ్చయ్య,ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ ఇమాన్యుయల్, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ శీను యాదవ్, వెటర్ని డిపార్ట్మెంట్ అధికారి అశోక్ పాల్గొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవుతుండటంతో ప్రజల జీవన విధానంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని గ్రామ సర్పంచ్ ఆర్.బాబు నాయక్ తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరూ సంతృప్తిగా జీవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,99 ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పలు కీలక కార్యక్రమాలు చేపడుతోందన్నారుముఖ్యంగా మహిళలకు వడ్డీ లేని రుణాల పథకం ద్వారా వారు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ ఆర్థికంగా బలపడుతున్నారని వివరించారు.
గూడు లేని నిరుపేదలకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, ఇప్పటికే గ్రామంలో 30 మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి వారి సొంతింటి కలను సాకారం చేసినట్లు తెలిపారు.గ్రామంలో మహిళా సమైక్య భవనం నిర్మాణం కొనసాగుతోందని,నాణ్యత ప్రమాణాలతో త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,రైతు భరోసా,ఆరోగ్యశ్రీ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.
ఈ పథకాల వల్ల ప్రజల జీవన విధానం మరింత మెరుగుపడుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుంటుంబానికి రేషన్ కార్డులను అందిస్తుందని,సన్న బియ్యం పంపిణీ చేస్తుందని గుర్తు చేశారు.

**సర్పంచ్ పదవి స్వీకరించిన అనంతరం సాధించిన అభివృద్ధి పనులు**

సర్పంచ్ పదవి చేపట్టిన కొద్ది కాలంలోనే గ్రామాభివృద్ధికి పలు చర్యలు తీసుకున్నామని తెలిపారు.గ్రామంలో తాగునీటి కొరతను దృష్టిలో ఉంచుకుని జీడిగడ్డ తండా,వెల్జర్ల ప్రాంతాల్లో బోర్వెల్ల ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించామని చెప్పారు.మిషన్ భగీరథ పైప్లైన్ వ్యవస్థలో మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు.
వెల్జర్లషాద్నగర్ ప్రధాన రహదారిపై చెట్ల కొమ్మలను తొలగించి రవాణా భద్రతను మెరుగుపరిచినట్లు తెలిపారు.అలాగే ఇబ్బందికరంగా మారిన పాత ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి,నూతన సిమెంట్ పోల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు వెల్లడించారు.

**మీ సమస్యలను మా దృష్టికి తీసుకురండి. పరిష్కరిస్తాం**

గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని,ప్రజల అభ్యున్నతే తన లక్ష్యమని సర్పంచ్ స్పష్టం చేశారు.పాలకుడిగా కాకుండా ప్రజా సేవకుడిగా మీ ముందుకు వచ్చాను.మీ సమస్యలను మా దృష్టికి తీసుకురండి..
వాటిని పరిష్కరించే బాధ్యత మాది అని ఆయన అన్నారు.గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్నా ప్రజలు నేరుగా తెలియజేయాలని,ప్రతి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మాటలకే పరిమితం కాకుండా, కార్యాచరణలో చూపే పనితీరుతోనే ప్రజల విశ్వాసాన్ని పొందాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.గ్రామాభివృద్ధి కోసం ప్రజల సహకారం అత్యంత అవసరమని పేర్కొంటూ..గ్రామ ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా వెల్లడిస్తే వాటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రజలతో నిత్యం మమేకమై,వారి అవసరాలను అర్థం చేసుకుంటూ అభివృద్ధి దిశగా గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తానని ఆయన స్పష్టం చేశారు.అభివృద్ధికి కలిసి కట్టుగా గ్రామ రూపు రేఖలను మార్చుకొని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకున్నామని పిలుపు నిచ్చారు.

**అధికారుల పర్యటనలతో సమస్యల పరిష్కారం**

గ్రామ ప్రజలు మాట్లాడుతూ,
తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు సర్పంచ్,అధికారులు తరచూ పర్యటిస్తున్నారని తెలిపారు. కాలనీల్లో ఉన్న అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వారు కోరారు.మరికొందరు తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలను అందించారు.గ్రామ మహిళలు మద్యపానాన్ని నిషేధించాలని సూచించారు.గ్రామ సభలో ప్రజలు సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకొని వాటిని పరిష్కరించేందుకు ముందుకు వెళ్తామన్నారు.
ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు,గ్రామ కార్యదర్శి యాదయ్య,ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్,వార్డు సభ్యులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ బోయ అశోక్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహణ



**షాద్ నగర్,(ప్రజా వినికిడి):** నియోజకవర్గంలోని కొందుర్గు మండలం పర్వతాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలనలో భాగంగా పర్వతాపూర్ గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది.గ్రామ సభకి ప్రత్యేక అధికారిగా కొందుర్గు తాసిల్దార్ అజాం అలీ పాల్గొనడం జరిగింది.గత రెండు సంవత్సరాల నుంచి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి పనుల మీద కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చినటువంటి నిధుల పైన చర్చించడం జరిగింది ఇట్టి విషయంపై ప్రజలకు వివరించడం జరిగింది ప్రజల నుంచి వచ్చినటువంటి వినతులను స్వీకరిస్తూ గ్రామ అభివృద్ధికి కావలసినటువంటి పనులను ప్రత్యేక అధికారికి తెలుపడం జరిగింది
99 రోజులు ప్రజాపాలనల్లో గ్రామ అభివృద్ధి కావాల్సినటువంటి పనులన్నిటిని కూడా గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. గ్రామ ప్రజల నుంచి వచ్చినటువంటి వినతులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయ అశోక్,ఉప సర్పంచ్ దామోదర్ రెడ్డి,కార్యదర్శి సురేఖ,ఆశా వర్కర్ గుమ్మల మంజుల,అంగన్వాడీ టీచర్ కాషా మాధవి,కాశ జంజయ్య, లైన్మెన్ చిన్నారెడ్డి,స్కూల్ టీచర్,వార్డ్ మెంబర్స్ మరాఠీ సురేష్ కర్రోళ్ల సరిత కాశ యాదయ్య నాగులపల్లి సునీత డబ్బు రాకేష్ విద్యాసాగర్ మల్లేష్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి కాశ మల్లేష్ ,కృష్ణయ్య,వరలక్ష్మి,మహిళా సంఘ నాయకురాలు,యువకులు గ్రామస్తులు,మాజీ ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొనడం జరిగింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ఉత్సవాలు

**ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలి -పాఠ్యపుస్తకాలో పాపన్న చరిత్రను ముద్రించాలి**

**సర్దార్ సర్వాయి పాపన్న తెలంగాణ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు అంబాల మల్లేష్ గౌడ్**





**ఎల్బీనగర్, (ప్రజావినికిడి):**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వర్ధంతి వేడుకలు ఎల్బీనగర్ చౌరస్తాలోని మహనీయుల కూడలిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ రాష్ట్ర సంఘము అధ్యక్షులు అంబాల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘ నాయకులు బిసి సంఘ నాయకులు,బిజెపి పార్టీ నాయనకులు సామ రంగారెడ్డి అఖిల భారత గౌడ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కూరేళ్ల వేములయ్య గౌడ్ పాల్గొని పాపన్న పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారుఈ సందర్భంగా అంబాల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, పాపన్న గౌడ్ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి గోల్కొండ కోటను అధిరోహించిన వ్యక్తి పాపన్న అని అన్నారు. పాపన్న యొక్క చరిత్రను ప్రస్తుత ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయన్నారు. పాపన్న యొక్క చరిత్రను పాఠ్య పుస్తకాలలో ముద్రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ట్యాంక్ బండ్ పైన సర్ధార్ సర్వాయి పాపన్న యొక్క విగ్రహాన్ని ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత బహుజన విప్లవ వీరుడు , అగ్ర కుల రాజ్యాల వల్ల పాపన్న కు సరైన గుర్తింపు రాలేదన్నారు. ప్రతిఒక్కరు పాపన్న ఆశయ సాధనకు కృషి చేయలన్నారు. పాపన్నను స్ఫూర్తిగా తీసుకుని బహుజన రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్త రవీందర్ గౌడ్,ఉపాధ్యక్షులు కొత్త వెంకటేష్ గౌడ్, కోశాధికారి కొండూరు లక్ష్మీపతి గౌడ్,గణేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, వెంకటరమణ గౌడ్, కిషోర్ గౌడ్, సంతోష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,మల్లేష్ గౌడ్, రాజు గౌడ్,రామ్ చరణ్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, తరుణ్ గౌడ్, రాకేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, క్రాంతి గౌడ్ బీసీ సంఘ నాయకులు బొంగు వెంకటేష్ గౌడ్,చామ కూర రాజు,దుస్సా యాదగిరి,మిద్దెల మల్లేశం గౌడ్,పద్మజ గౌడ్, శేఖర్ గౌడ్,అనిల్ గౌడ్,మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కంటే రక్తదానం గొప్పది





**కర్మన్ ఘాట్ ఏప్రిల్,2(ప్రజా వినికిడి):** అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని ఆదూరి గ్రూప్ స్వయంకృషి టీం ఫౌండర్ డైరెక్టర్ శ్రీనివాసరావు నెమ్మది అన్నారు. ఈ సందర్భంగా ఆదూరి గ్రూప్ సి ఎం డి రామాంజనేయులు జన్మదినాన్ని పురస్కరించుకొని లింగోజీ గూడ లోని ఎల్బీనగర్ బ్రాంచ్ లో వారు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 20 కోర్ క్లబ్ మెంబర్స్ఫూర్తిగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ,ఆదూరి సిఎండి రామాంజనేయులు ఆశయాలు సమాజానికి ఉపయోగపడాలని వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని స్వయంకృషి టీం ఆకాంక్షించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆదుర్తి గ్రూప్ ఆధ్వర్యంలో మరెన్నో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి టీం మెంబెర్స్ కోల స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వీలైనంత త్వరగా సాదాబైనామాలకు పరిష్కారం..

**2వ దశలో 45రోజుల తర్వాత జిల్లాకో మండలంలో సమీకృత భూభారతి**

**ప్రతి జిల్లాలోని 70 గ్రామాల్లో పూర్తిస్థాయి సర్వే -ప్రతి సర్వే నెంబర్‌కు భూధార్**






**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
రాష్ట్రంలో ల్యాండ్,సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను 45 రోజుల పాటు పరిశీలించి తర్వాత అవసరమైన మార్పులు, చేర్పులతో జిల్లాకొక మండలంలో ప్రవేశపెడతామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు.
గురువారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలోని విఠాయిపల్లి గ్రామంలో జరిగిన వార్డు సభలో ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రెవెన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఈరోజున ఆమనగల్ మండలంతోపాటు ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, నారాయణపేట జిల్లా కొస్గి మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.
ఏ పేదోడు ఏ ఆఫీసు చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు ఏ అధికారి దగ్గరికి వెళ్లి ప్రాధేయపడవలసిన అవసరం



లేదు తన చేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్ తో ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ లో లాగిన్ అయితే అన్ని సేవలు లభిస్తాయని అన్నారు.
గత ప్రభుత్వ పాలకులు ప్రవేశపెట్టిన ధరణి కారణంగా రాష్ట్రంలో 9.52 లక్షల సాదాబైనామా దరఖాస్తులకు దిక్కులేకుండా పోయిందని ఇప్పుడు ఈ పేదల ప్రభుత్వం దీనిపై దృష్టి సారించిందని తెలిపారు. సాగుచేస్తూ,వారి అధీనంలో ఉండే భూములకు సంబంధించి సదరు వ్యక్తి వద్ద కన్సెంట్ తీసుకొని వారికే భూమి పట్టాను ఖరారు చేస్తామని దీనికోసం వారం రోజుల క్రితం భూభారతిలో సవరణ చేస్తూ జీవో జారీ చేశామని వెల్లడించారు. అంతేగాక గతంలో గ్రామంగా ఉండి ఇప్పుడు మున్సిపాల్టీగా మారిన ప్రాంతాలకు ఈ సాదాబైనామాలు వర్తించేలా చేస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు.
ప్రజల కోసం తమ రెవెన్యూ శాఖలో గణనీయమైన మార్పులు తెస్తున్నామని దీనిలోవీ భాగంగా అక్రమాల ధరణిని చెప్పినట్లే బంగాళాఖాతంలో కలిపి భూభారతి తెచ్చామని, ఆధార్ నెంబర్‌లా ప్రతి భూమికి భూధార్ నెంబర్‌ను కేటాయిస్తామని చెప్పారు. అంతేగాక రాష్ట్రంలో 10.984 రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి జీపీవోలను నియమించడం జరిగింది. 5300 మందికి రెండు విడతల్లో ఆరునెలల పాటు శిక్షణ ఇచ్చి మండలానికి 4 నుంచి 6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించామని తెలిపారు. సర్వే విషయంలో కూడా పాత పద్దతులకు స్వస్తి పలికి ఇప్పటికే 411 రోవర్లతో కచ్చితమైన సర్వే చేయిస్తున్నామని, త్వరలో మరో 400 రోవర్లు రాబోతున్నాయని తెలిపారు.
ఈ సందర్భంగా ఈ నియోజకవర్గ పరిధిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయ భవనాలకు త్వరలో తాను శంకుస్థాపన చేస్తానని మంత్రి పొంగులేటి ప్రకటించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి లోకేష్‌కుమార్, రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,జిల్లా అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

**నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందె బాబయ్య షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని జానంపేట అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కమ్మదానం సుధాకర్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.
ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం కమ్మదానం సుధాకర్ వారు వారిని సన్మానించారు.
ఈ కార్యక్రమంలో వెంకోళ్ళ వెంకటేష్ ,బాలబ్రహ్మ చారి,స్థానిక నాయకులు,భక్తులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలందరికీ ఆంజనేయస్వామి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. ఆంజనేయస్వామి భక్తి,శ్రద్ధ,శక్తికి ప్రతిరూపంగా నిలిచిన మహావీరుడు.
ఆయన ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ జీవితంలో విజయాలు సాధించి,అన్ని అడ్డంకులను అధిగమించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు

# సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్వాయి పాపన్న గౌడ్


**:బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
130 – సుభాష్ నగర్ డివిజన్ పరిధి అరవై గజాలు – తెలుగు తల్లి నగర్ లో నిర్వహించిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారుఈ సందర్బంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ గర్వకారణమైన మహా వీరుడు, సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న అన్యాయానికి ఎదురు నిలబడి సామాన్య ప్రజల స్వేచ్ఛ,గౌరవం కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహానుభావుడని అన్నారు. ఆయన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య మహాముని సంఘం అధ్యక్షులు ఎంఎస్.గౌడ్, సభ్యులు రాజు గౌడ్,రమణ,జి. హెచ్.రాజు, పవన్,వెంకటేష్, సుబ్బా రావు, కరాటే శ్రీను,శ్రీను, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్,సీనియర్ నాయకులు వారాల వినోద్, బలరాం రెడ్డి,కోలా శ్రీకాంత్, రాజ్ కుమార్,గుబ్బల లక్ష్మీ నారాయణ, సత్యనారాయణ గౌడ్,తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.


# శక్తి,ధైర్యం, విజయానికి ప్రతీక హనుమంతుడు

**: బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్..**



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
131- కుత్బుల్లాపూర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో సీనియర్ నాయకులు శివారెడ్డి,కాలనీ వాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అంజనీ సుతుడు హనుమాన్ కి పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ,
శక్తి,ధైర్యం, విజయానికి ప్రతీక హనుమంతుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, కాలనీ వాసులు శివా రెడ్డి,నాగేష్, రాజు గౌడ్,ముని, మధుసూదన్, శివా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్,డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి,సీనియర్ నాయకులు కిషోర్ చారి,శ్రీనివాస్ రెడ్డి,ఎండీ. నసీరుద్దీన్, వెంకటేష్,రాకేష్ జలిగాం,నగేష్, డీజే రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిలకడలేని జగన్ రాజకీయం



**ఏప్రిల్ 2 (ప్రజావినికిడి):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజకీయాలు సూస్తుంటే ..ఇంతటి అపరిపక్వ రాజకీయ నేతను చూసి ఉండమేమో అనిపిస్తుంది. చంద్రబాబు మీద వ్యతిరేకత ఉన్నవారు సైతం రాజధాని విషయంలో వ్యతిరేకించడం లేదు. ఏ విషయంలోనూ స్పష్టత లేని జగన్ ఐదేళ్ల పాటు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేశారు. అతి తక్కువ సమయంలో సిఎంగా ప్రజలు ఆదరిస్తే, దానిని అద్భుత అవకాశంగా తీసుకుని, దార్శనికతను ప్రదర్శించాల్సిన జగన్, తన ఫ్యాక్షన్ రాజకీయతనుజోడించి అభాసుపాలయ్యారు. అధికారంలో ఉండగా మూడు రాజధానులు అంటూ, రాజధాని రైతులను రాచిరంపాన పెట్టారు. అమరావతి ని వేశ్యల రాజధాని అన్నారు. అదో కమ్మ సామ్రాజ్యం అన్నారు. మూడు రాజధానులంటూ ఊదరగొట్టి, అసలు రాజధాని లేకుండా ఐదేళ్లు కాలం గడిపారు. ఇప్పుడేమో మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. ఇవన్నీ చూస్తుంటే జగన్‌లో ఓ అపరిచితుడు ఉన్నాడా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. రాజధాని అమరావతి రైతులకు న్యాయం జరగడం లేదంటున్న వ్యక్తి, తన సొంతింట్లో సొంత చెల్లెలికి మాత్రం న్యాయం చ ఏయడం లేదు. హక్కుగా ఉన్న ఆస్తిని పంచడం లేదు. తల్లి చెప్పినా వినడం లేదు. అంతెందుకు రాజధాని విషయంలో ఏం మాట్లాడుతున్నారో ఆయనకైనా అర్థం అవుతందా అన్నది అర్థం కావడం లేదు. మూడు రాజధానులు అన్నారు. అసలు రాజధాని అవసరం లేదంటున్నాడు. మావిగన్ అంటున్నాడు. అంటే చిత్తశుద్ధి, స్థిర సంకల్పం లేని రాజకీయ నేతగా జగన్‌ను చూడాలి. ఇలాంటి వారు అధికారంలో ఉండగా ఎంతగా తెగించారో చూశాం. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్.. ఇప్పుడు 'ప్లాన్-బి' పేరుతో కొత్త పల్లవి అందుకున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ నచ్చకపోతే.. ప్లాన్-బీ కింద మచిలీపట్నం (మా) -విజయవాడ (వి)-గుంటూరు (గన్) నగరాలను రాజధానిగా అభివృద్ధి చేయొచ్చని సెలవిచ్చారు. దీనికి ఎంచక్కా 'మావిగన్' అని పేరు పెట్టొచ్చన్నారు. 'గన్'లో తన పేరు ఉన్నందున, అది నచ్చకపోతే ఇంకోపేరు పెట్టుకోవచ్చని కూడా సలహా ఇచ్చారు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు మధ్య 110 కిలోమీటర్ల హైవే ప్రాంతం పరిధిలో 110 ఎకరాల్లో రాజధాని నగరాన్ని ఏర్పాటు చేయొచ్చని జగన్ పేర్కొన్నారు. 'మావిగన్'పై తన అభిప్రాయాన్ని విన్నాక .. రాష్ట్ర ప్రజలు తనతో ఏకీభవిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి మాత్రం ఆచరణ సాధ్యం కాదని తేల్చేశారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీలో చట్ట సవరణ ద్వారా రాజధానిని మార్చేస్తామని కూడా ప్రకటించారు. గతంలో తుగ్లక్ కూడా ఇలాగే చేశారు. ఇష్టం వచ్చినట్లుగా రాజధానిని మార్చేశారు. ఇప్పుడు జగన్ చేస్తున్న లేదా చెబుతున్నది అలాగే ఉంది. అంతెందుకు అసలు రాష్ట్రాలకు రాజదాని అసవరం లేదని సెలవిచ్చారు. గతంలో ఆయనగారు తాను అంటే సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అన్నారు. దీనిపై మాజీమంత్రి సోమిరెడ్డి సెటైర్లు వేశారు. లాట్రిన్‌లో ఉంటే అదే రాజధాని అవుతుందనుకోవాలా అని ఆన్నారు. రాజ్యాంగంలో దేశ రాజధానిపై నిర్వచనం ఉందే తప్ప.. రాష్ట్రాల రాజధాని ప్రస్తావనే ఎక్కడా లేదని జగన్ చెప్పడం ఆయన అవివేకానికి పరాకాష్టగా చెప్పుకోవాలి. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చేసినా నిలువదంటున్నారు. భవిష్యత్‌లో ప్రజాభీష్టం మేరకు ఏర్పడే రాష్ట్రప్రభుత్వం.. రాజధానిని అమరావతి నుంచి మారుస్తూ చట్టసవరణ చేయవచ్చని కూడా సెలవిచ్చారు. అమరావతికి తాను ఏనాడూ వ్యతిరేకం కాదని, అందుకే శాసన రాజధానిగా ఏర్పాటు చేశానని తెలిపారు. అమరావతికి ఏ ఒక్కరూ వ్యతిరేకం కాదని, రాజధాని పేరిట చేస్తున్న అవినీతికే వ్యతిరేకమని చెప్పారు. అమరావతిలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ కంటే తానే ఎక్కువ కాలం కాపురం చేశానని జగన్ చెప్పుకున్నారు. తనకు అమరావతిపై అభిమానం ఉందనేందుకు చంద్రబాబు కంటే ముందుగానే తాడేపల్లిలో సొంత ఇల్లు కట్టుకున్నానని.. ప్రస్తుతం అదే భూమిపై ఉండడమే సాక్ష్యమన్నారు. ఇలా అర్థంపర్థం లేని వ్యాఖ్యలు, వాదనలు జగన్ రాజకీయ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అతనిలోని నిరంకుశ విధానాలు బటయకు వస్తున్నాయి. అధికారంలో ఉంటే ఎంతటి విధ్వంసానికి అయినా తెగిస్తారని ప్రజావేదిక కూల్చివేతతో చూపారు. మద్యపాన నిషేధం పేరుతో మద్యంపై దందా చేశారు. ఒక్కటేమిటి సకల వ్యవస్థలను భ్రష్టు పట్టించి, బటన్ నొక్కుడుతో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారు. అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారు. విశాఖ భీమిలిలో ప్యాలెస్‌లు కట్టుకుని తన రాజరిక పోకడలను చాటారు. అందుకే ఇప్పుడు జగన్ తననకున్న కాస్తా ఇమేజ్‌ను బజారున పడేసుకున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించడం ద్వారా వైసీపీతో పాటు జగన్ జాతీయ రాజకీయాల్లో భ్రష్ట చరిత్రను లిఖించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించిన బిల్లును.. వైసీపీ తప్ప అన్ని పార్టీలూ సంపూర్ణంగా సమర్థించాయి. బిల్లును వ్యతిరేకించొద్దు.. మద్దతు ఇవ్వొద్దన్నది తొలుత వైసీపీ తీసుకున్న నిర్ణయం. అయితే కాంగ్రెస్ తెలంగాణ ఎంపీలు సైతం అమరావతికి మద్దతిస్తూ మాట్లాడడంతో వైసీపీ నాయకత్వానికి దిక్కుతోచలేదు. చివరకు వ్యతిరేకిస్తూ ఆ పార్టీ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును విమర్శిస్తూ వైసీపీ లోక్‌సభాపక్ష నేత మిథున్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని గానీ.. ఆ పార్టీ ఎంపీల వాకౌట్‌ను గానీ సభలో ఎవరూ పట్టించుకోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగుస్తున్న వేళ, అకస్మాత్తుగా బిల్లును తెరపైకి తేవడం.. దానికి ముందే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపాలని స్వయంగా ప్రధాని కార్యాలయం రాష్ట్రప్రభుత్వానికి సూచించడం.. ఆగమేఘాలపై కూటమి ప్రభుత్వం అత్యవసరంగా అసెంబ్లీని సమావేశపరచి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం.. శాసనమండలిలో పెట్టనవసరం లేదని తేల్చడం.. ఆ వెంటనే కేంద్రం బిల్లును తీసుకు రావడం.. శరవేగంతో జరిగిన ఈ పరిణామాలతో జగన్ ఉక్కిరిబిక్కిరి అయ్యారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓవైపు మతపరమైన, కుటుంబపరమైన వివాదాలు జగన్‌ని చుట్టుముడుతున్న వేళ, ఇప్పుడు అమరావతితో రాజకీయంగా సమాధి తవ్వుకున్నట్లుగానే భావించాలి. వర్తమాన రాజకీయాలలో జగన్ తనవికృత రాజకీయ మేధను ప్రదర్శించి మరొకరు సాటిరారని ప్రచారం చేసుకున్నారు. ఇలాంటి రాజకీయ నేతల వల్ల ప్రజలకు కానీ, రాష్ట్రానికి కానీ మేలు జరగదు. ఫక్తు ఫూడల్ వ్యవస్థకు పునాదిగా జగన్ రాజకీయ ఆలోచనలు అద్దం పడుతున్నాయి.

## దోమతెర కప్పుకుని ఎమ్మెల్యే నిరసన






**హైదరాబాద్, ఏప్రిల్ 2 (ప్రజావినికిడి):**నగరంలో దోమల సమస్యను ప్రభుత్వానికి తెలియచేసేందుకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వినూత్నంగా రంగంలోకి దిగారు. దోమల బాధకు వ్యతిరేకంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. దోమ తెర ధరించి, ఫాగింగ్ యంత్రంతో అసెంబ్లీ వద్దకు వచ్చారు. అనుమతి లేదని ఎమ్మెల్యేను మార్షల్స్ అడ్డుకున్నారు. ఆయన వద్ద నుంచి దోమ తెర లాక్కునేందుకు యత్నించారు. దీంతో మార్షల్స్‌పై సుధీర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరగని సమయంలో కొత్త నిబంధనలు ఎక్కడివని ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ దోమల తీవ్రతకు ప్రజలు హైదరాబాద్ నుంచి పారిపోతున్నారని వ్యాఖ్యానించారు. దీనివల్ల నగరం బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని చెప్పారు. దోమల బెడద నుంచి ప్రజలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

## జగన్ వ్యాఖ్యలపై జనం నవ్వుకుంటున్నారు

### రాష్ట్రాలకు రాజధాని ఉండదనడం మూర్ఖత్వమే

### రాజ్యసభలో జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ లక్ష్మణ్

**న్యూఢిల్లీ, ,ఏప్రిల్ 2 (ప్రజావినికిడి):**



రాజధాని అమరావతి విషయంలో వైసీపీ తీరును ముఖ్యంగా జగన్ వ్యాఖ్యలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రాలకు రాజధాని గురించి చట్టంలో ఉందా? అని ఆ పార్టీ అధినేత జగన్ ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. తాజాగా 'మావిగన్' అనే పేరు తీసుకొచ్చారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. దాంతో పిల్ల కాంగ్రెస్ పిల్ల చేష్టలకు ప్రపంచం నివ్వెర పోయిందని ఎద్దేవా చేశారు. పిల్ల చేష్టలతో రాజధాని అంశంలో వైసీపీ మూడుముక్కలాట ఆడిందని మండిపడ్డారు. ఎన్నికల్లో పిల్ల కాంగ్రెస్, తల్లి కాంగ్రెస్‌ను ప్రజలు మట్టి కరిపించారని గుర్తు చేశారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదంపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కె.లక్ష్మణ్ మాట్లాడారు. దేశ భాషలందు తెలుగులెస్స అంటూ ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించారు.అమరావతి కోసం సుదీర్ఘ పోరాటం చేసిన రైతులకు నమస్కారాలు తెలిపారు. తెలుగు జాతి చరిత్ర అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష చేసి.. ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. రాజధాని కోసం 29 వేల మందికిపైగా రైతులు తమ భూములు ఇచ్చారని పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణను గతంలో కొంతమంది ప్రముఖులు విలీనం చేశారని ఎంపీ కె.లక్ష్మణ్ గుర్తు చేశారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను గత ప్రభుత్వాలు నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ప్రభుత్వాన్ని నిలదీసినందుకు ప్రజలను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. చొక్కాలు మార్చినట్లుగా సీఎంలను కాంగ్రెస్ పార్టీ మార్చిందని చెప్పారు. తెలుగు ప్రజల కోసం ఎన్టీఆర్ పార్టీ స్థాపించారన్నారు. కాంగ్రెస్ విధానాలపై ఎన్టీఆర్ పోరాటం చేశారని గుర్తు చేశారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఎన్టీఆర్ కృషి చేశారని ఎంపీ కె.లక్ష్మణ్ తెలిపారు. బీసీలు, అట్టడుగు వర్గాలకు అవకాశాలు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో చంద్రబాబు పాత్ర మరువలేనిదన్నారు. విభజన తర్వాత అమరావతి కోసం చంద్రబాబు సంకల్పం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. రాజధాని ఏర్పాటు సందర్భంగా పార్లమెంట్ నుంచి మట్టి, పవిత్ర జలాలను అమరావతికి ప్రధాని మోదీ తెచ్చారన్నారు. ఏపీకి అండగా ఉంటామని భరోసా ఇస్తూ అమరావతికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారని తెలిపారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. రాజధానిని ఎవరూ మార్చకుండా పార్లమెంట్‌లో చట్టం తెస్తున్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వివరించారు.

## వాడపల్లిలో వైభవంగా ఉత్సవాలు

### భారీగా హాజరైన భక్తులు



**కోనసీమ,ఏప్రిల్ 2 (ప్రజావినికిడీ:)** : కోనసీమ తిరుమలగా ఖ్యాతిగాంచిన వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తెప్పోత్సవం నిర్వహించారు. భక్తి, శ్రద్ధల సమ్మేళనంగా తెప్పోత్సవం కొనసాగింది. విశేష పూజలతో పాటు, కన్నుల పండుగగా జరిగింది. వేకువజామున ఆలయ అర్చకుల మేల్కొలుపుతో ప్రారంభమైన ఈ మహోత్సవంలో గౌతమి గోదావరి పవిత్ర జలాలను తెచ్చి స్వామివారికి సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం నిత్యార్చన, నిత్య హోమాలు, బలిహరణ, నీరాజనం, మంత్రపుష్పం వంటి వైదిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారు అమ్మవార్లకు విశేష పూజారి కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక కాంతులతో నిండిపోయింది. సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో అలరించాయి. విశేష సంఖ్యలో హాజరైన భక్తులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రధాన హోమం అనంతరం స్వామివారిని సన్నాయి మేళాల నడుమ రాత్రి గౌతమి గోదావరి తీరం వైపు తీసుకెళ్లి, అంగరంగ వైభవంగా తెప్పోత్సవాన్ని నిర్వహించారు. నది మధ్యలో సాగిన ఈ తెపోత్సవం భక్తులకు కనుల విందుగా మారి, హృదయాలను భక్తి పరవశంలో ముంచెత్తింది. స్వామివారి కోసం ప్రత్యేకంగా విద్యుత్ పూల అలంకరణలతో రూపొందించిన తెప్ప అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. గోదారమ్మ ఒడిలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం అందరిని మంత్రముగ్ధులను చేసింది. ఈ పవిత్ర వేడుకల్లో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా విశేషమైన ఏర్పాట్లు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు నృత్య ప్రదర్శనలు, కళా ప్రదర్శనలు, కోలాటాలు నిర్వహించారు. సమీప ప్రాంతాలు నుంచే కాకుండా సుధీర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఈ కార్యక్రమాలు ఆనందాన్ని, ఉల్లాసాన్ని నింపడంతో పాటు భక్తిని కూడా పెంపొందించాయి. భక్తుల గోవింద నామస్మరణల మధ్య సాగిన ఈ మహోత్సవం కోనసీమ ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత ప్రతిష్ఠాత్మకంగా నిలిపింది.

## ప్రైవేటీకరణ కుట్రల నుంచి బటయపడని స్టీల్ ప్లాంట్

### నగరంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నిరసన

**విశాఖపట్టణం,,ఏప్రిల్ 2 (ప్రజావినికిడి):**




ప్రభుత్వ రంగంలోని, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కపట ప్రేమ చూపిస్తున్నాయని, ప్రైవేట్ రంగం పట్ల ప్రేమ చూపిస్తూ, ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని విశాఖ ఉక్కు పరిరక్షణ కార్మిక,ప్రజా సంఘాల జెఏసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు, ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు డి. ఆదినారాయణ, ఐఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షులు మంత్రి రాజశేఖర్ ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలంటూ, జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద దీక్ష శిబిరం ఏర్పాటు చేసి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జెఏసి ఆధ్వర్యంలో విశాఖ నగరంలో కార్మిక ప్రజా సంఘాలు వందలాది మందితో ర్యాలీ నిర్వహించారు. డిఆర్ఎం కార్యాలయం నుండి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలోని విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు లేవన్నారు. జి ఎస్ టి రాయితీలు లేవన్నారు. వాటర్ రాయితీ లేదన్నారు. స్టీల్ ప్లాంట్ లో తొమ్మిది వేల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, స్టీల్ ప్లాంట్ పై సుమారు రెండు లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. అనేక దశాబ్దాల పాటు లాభాలలో నడిచిన స్టీల్‌ను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఐదేళ్ల క్రితం నిర్ణయించిందన్నారు. కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, విశాఖ నగరంలోనూ, రాష్ట్రంలోనూ, కార్మికులు ప్రజలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నారని చెప్పారు. ఇదే సందర్భంలో అనకాపల్లి జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఆర్ సి ఎల్ మెటల్ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రా మెటీరియల్ గ్యారెంటీ ఇచ్చాయన్నారు. ల్యాండ్ రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ చెల్లించిన అవసరం లేదన్నారు. 10 సంవత్సరాల వరకు వాటర్ పై పన్ను లేదన్నారు. 15 సంవత్సరాల పాటు పూర్తి రాయితీ ఎలక్ట్రిసిటీ కల్పిస్తున్నారు. 2.9 కిలోమీటర్ల వరకు క్యాపిటల్ పోర్టు నిర్మాణానికి అనుమతి ఇచ్చారన్నారు. ప్రైవేటు మిట్టల్ పై ఉన్న ప్రేమ, ప్రభుత్వ రంగం విశాఖ స్టీల్ ప్లాంట్ పై ఎందుకు లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఖరి మార్చుకొని, విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ టియు జాతీయ అధ్యక్షుడు ఎన్. కనకరావు, సిపిఎం మాజీ ఫ్లోర్ లీడర్ బి.గంగా రావు, సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్, అధ్యక్షులు కె.ఎం శ్రీనివాస్,ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జె అచ్యుత్ రావు, రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ,స్టీల్ ఎ÷-లాంట్ సిఐటియు యూనియన్ నాయకులు అయోధ్య రామ్,ఎన్.రామస్వామి,ఐఎన్ టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నాగభూషణం,ఐఎఫ్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు,వైఎస్ఆర్ టియుసి యూనియన్ నాయకులు, మాజీ కార్పొరేటర్ పి.వి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# మానవాళి పాపాల కోసం

## నేడే గడ్‌ఫ్రైడే

### సిలువపై ప్రాణాలు అర్పించిన జీసస్




**సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన సిలువపై ప్రాణాలు అర్పించారు. తిరిగి మూడో రోజు సమాధి నుంచి లేచాడు. పొరుగువారిని ప్రేమించాలని వారి తప్పులను క్షమించాలంటూ తాను భూమిపై జీవించిన రోజుల్లో బోధనలు చేశారు. ఆయనే జీసస్. క్రైస్తవ మత విశ్వాసం ప్రకారం యేసుక్రీస్తు శుక్రవారం సిలువ వేయబడ్డాడు. యేసు క్రీస్తు మరణిస్తే శుభ శుక్రవారం లేదా గుడ్ ఫ్రైడే అని ఎందుకు పిలుస్తున్నాము ..? అసలు శుభం ఎలా అవుతుంది..?**

**ఏప్రిల్ 2 (ప్రజావినికిడి):**
గుడ్ ఫ్రైడే ... శుభశుక్రవారం. చాలామంది తెలియని వారు గుడ్ ఫ్రైడే అంటే ఏదో పండగలా భావిస్తారు. ఇందుకు కారణం ఆ పదంలో గుడ్ అంటే శుభం అని ఉండటమే. వాస్తవానికి గుడ్ ఫ్రైడ్ అంటే క్రైస్తవుల ప్రకారం మానవాళి చేసిన పాపాల కోసం తన ప్రాణాలను జీసస్ సిలువపై పణంగా పెట్టాడని చెబుతారు. జీసస్‌ను సిలువపై వ్రేలాడదీసిన రోజును పవిత్ర శుక్రవారం, లేదా బ్లాక్ ఫ్రైడే అని కూడా పిలుస్తారు. యేసు ప్రభువు చనిపోయిన రోజును గుడ్ ఫ్రైడేగా పిలుస్తారు. ఈ రోజున క్రైస్తవులు ఉపవాసం ఉండి దేవున్ని తలచుకుంటారు. ప్రార్థనలో గడుపుతారు.

**వివిధ దేశాల్లో గుడ్ ఫ్రైడేకు పలు రకాల వివరణలు**

ఇదిలా ఉంటే గుడ్ ఫ్రైడే పేరు ఎక్కడి నుంచి వచ్చిందో ఎవరికీ తెలియదు. అయితే గుడ్ ఫ్రైడే అనే ఈ పేరు ఎలా వచ్చిందో అనేదానికి పలువురు పలు రకాలుగా వారి వాదనలు వినిపిస్తున్నారు. శుభ శుక్రవారంలో ఏదో మంచి ఉందని చాలా మంది భావిస్తారు. యేసు ప్రభువు సమస్త మానవాళి చేసిన పాపాలకు తన ప్రాణాలు అర్పించి పునరుత్తానం చెందాడని చెబుతారు. మరికొందరు గుడ్ అనే పదం ఇంగ్లీషులో ఏమైతే అర్థం ఇస్తుందో దాని ప్రకారంగానే హోలీ ఫ్రైడే అని పిలుస్తారని చెప్తారు. లెంట్ కాలంలోనే గుడ్ ఫ్రైడే వస్తుంది. ఈ సమయంలో క్రైస్తవులు మాంసాహారం తీసుకోరు. గుడ్ ఫ్రైడే రోజున ఒక సారి పూర్తి స్థాయి భోజనం మరో రెండు పూట్ల ఫలహారం తీసుకుంటారు.



**పొరుగువారిని ప్రేమించి వారిని క్షమించాలి:**

యేసుప్రభువు ప్రపంచ వ్యాప్తంగా గుడ్ ఫ్రైడే రోజున ఒకొక్కరూ ఒక్కొక్క పద్ధతిని పాటిస్తారు. కొందరు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిపి ప్రార్థనను ముగించేందుకు సూచనగా 33 సార్లు చర్చి గంటను మోగిస్తారు. క్రిస్మస్ వేడుకల కంటే చాలా ప్రాచీనమైనది గుడ్‌ఫ్రైడే. క్రైస్తవుల పవిత్ర గ్రంథం బైబిల్ కూడా జీసస్ పుట్టుక గురించి ఆయన పుట్టిన తేదీ గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. కానీ ప్రభువును శిలువ వేయడాన్ని గురించి ప్రస్తావించింది. యూదా ఇస్కరియోత్ అనే యేసు ప్రభువు శిష్యుడు కేవలం 33 వెండి నాణేల కోసం యేసు ప్రభువుకు నమ్మక ద్రోహం చేస్తాడు. క్రీస్తు ఎక్కడున్నాడో సైన్యానికి చెప్పేస్తాడు. ఆ తర్వాత క్రీస్తును తీసుకురావడం ఆయన్ను సిలువ వేయడం సిలువపై వ్రేలాడి ఉండగా ప్రభువు చివరిగా మాట్లాడే ఏడు మాటలను క్రైస్తవులు ఈ రోజు గుర్తు తెచ్చుకుని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. క్రీస్తు యేసు తాను భూమిపై బతికున్న రోజుల్లో ఎన్నో బోధనలు చేశారు. అందులో ముఖ్యమైనది తమ పొరుగువారిని ప్రేమించి వారి తప్పులను క్షమించాలని చెప్తారు. దీన్నే క్రైస్తవులు అనుసరిస్తారు.

## ఈ నెల 5న ఉప్పల్‌లో ట్రాఫిక్ ఆంక్షలు




**ఉప్పల్‌ఏప్రిల్ 2 (ప్రజావినికిడి):** ఈ నెల 5వ తేదీన ఉప్పల్ స్టేడియంలో టాటా ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ మల్కాజ్‌గిరి ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 11.50 గంటల వరకు ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయమార్గాల్లో వెళ్లాలని కోరారు. ఉప్పల్ స్టేడియంలో ఐపిఎల్ మ్యాచ్‌లు జరిగే సమయంలో ఆంక్షలు అమలులో ఉండనున్నట్లు పేర్కొన్నారు.

బర్‌పేట్ వయా ఉప్పల్ జంక్షన్ నుంచి రామంతాపూర్ వెళ్లే వారు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని కోరారు. ప్రయాణికులు ఆర్‌టిసి బస్సులు, మెట్రో రైలును ఉపయోగించుకోవాలి. ఘట్‌కేసర్ నుంచి ఉప్పల్ వైపు వచ్చే భారీ వాహనాలను హెచ్‌ఎండిఏ ఉప్పల్ భగాయత్ ఎంట్రెన్స్ వద్ద నుంచి మెహిఫిల్ హోటల్ మీదుగా నాగోల్, ఎల్‌బి నగర్ వైపు వెళ్లాలి.

ఎల్‌బి నగర్ నుంచి ఉప్పల్ వైపు వెళ్లే భారీ వాహనాలు నాగోల్ మెట్రో వద్ద యూటర్న్ తీసుకుని నాగోల్ , హెచ్‌ఎండిఏ భగాయత్, టయోటా యూటర్న్, బోడుప్పల్, చెంగిచెర్ల, ఐఓసిఎల్, చెర్లపల్లి ఫ్లైఓవర్ నుంచి ఘట్‌కేసర్ వైపు వెళ్లాలి. మరిన్ని కనుగొనండి స్థానిక పర్యాటక ప్యాకేజీలు అంతర్జాతీయ వార్తలు ఆధ్యాత్మిక కంటెంట్ తార్నాక నుంచి ఉప్పల్ వైపు వెళ్లే భారీ వాహనాలను హబ్సీగూడ ఎక్స్ రోడ్డు మీదుగా నాచారం, ఎన్‌ఎఫ్‌సి రోటరీ, ఐఓసిఎల్ చెర్లపల్లి, ఘట్ కేసర్ వైపు వెళ్లాలి. రామంతాపూర్ నుంచి ఉప్పల్ వైపు వెళ్లే భారీ వాహనాలు స్ట్రీట్ నంబర్ 8 మీదుగా హబ్సీగూడ ఎక్స్ రోడ్డు, నాచారం,ఎన్‌ఎఫ్‌సి రోటరీ, ఐఓసిఎల్ చర్లపల్లి, ఘట్‌కేసర్ వైపు వెళ్లాలి. వరంగల్ నుంచి ఉప్పల్ మీదుగా వచ్చే భారీ వాహనాలు ఓఆర్‌ఆర్ మీదుగా అబ్దుల్లార్‌మెట్, ఎల్‌బి నగర్, దిల్‌సుఖ్‌నగర్ వైపు వెళ్లాలి. హైదరాబాద్ నుంచి ఉప్పల్ మీదుగా వరంగల్ వైపు వెళ్లే భారీ వాహనాలు ఎల్‌బి నగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్ ఓఆర్‌ఆర్ మీదుగా వెళ్లాలి.



## అమరావతి బిల్లుపై ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేశ్, ఎన్డీయే ఎంపీలు..

న్యూఢిల్లీ**ఏప్రిల్ 2 (ప్రజావినికిడి):**
ఏపీ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లును ఆమోదించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీలో ఎన్డీయే ఎంపీలతో కలిసి ఆయన ప్రధానిని కలిశారు. ఈ సందర్భంగా ప్రధానికి శాలువా కప్పి, ఏపీ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ భేటీ అనంతరం లోకేశ్ 'ఎక్స్'లో పోస్ట్ చేస్తూ.. "అమరావతి కోసం తమ భూములను త్యాగం చేసి, ఏళ్ల తరబడి నిలబడిన రైతుల అసాధారణ గాథను ప్రధానికి వివరించాను. వారి త్యాగాలను గౌరవిస్తూ, అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా నిర్మించేందుకు ఆయన మార్గనిర్దేశం కోరాను" అని పేర్కొన్నారు. అనంతరం లోకేశ్, ఇతర ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కూడా కలిసి బిల్లు



ఆమోదానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజును కూడా కలిసి అమరావతికి చట్టబద్ధత కల్పించడానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. లోకేశ్ వెంట కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ ఎంపీలు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు 2026 బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందింది. ఈ బిల్లు నేడు రాజ్యసభ ముందుకు రానుంది. ఎగువ సభలోనూ ఇది ఏకగ్రీవంగా ఆమోదం పొందే అవకాశం ఉంది. ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకే లోకేశ్ ఢిల్లీ పర్యటనకు వచ్చారు. 2014 నాటి పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 5ను సవరిస్తూ.. 'కొత్త రాజధాని' అనే పదం స్థానంలో 'అమరావతి కొత్త రాజధానిగా ఉంటుంది' అని ఈ బిల్లు స్పష్టం చేస్తోంది. తన పర్యటనలో భాగంగా లోకేశ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌ను కూడా కలవనున్నారు.

# రాజధానిలో సంబరాలు

**అమరావతి,ఏప్రిల్ 2 (ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించడంతో రాజధాని ప్రాంత గ్రామాల్లో సంబరాలు అంబరాన్నంటాయి. ఈ చారిత్రక విజయాన్ని పురస్కరించుకుని రైతులు, మహిళలు నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీసమేతంగా పాల్గొన్నారు. 2015లో ప్రధాని నరేంద్ర మోదీ ఎక్కడైతే రాజధానికి శంకుస్థాపన చేశారో, అదే ఉద్దండరాయుని పాలెంలో జరిగిన ఈ కార్యక్రమం భావోద్వేగాల మధ్య సాగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులకు రైతులు, మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, పొంగూరు నారాయణ, అచ్చెన్నాయుడు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఇది దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని, ప్రజాస్వామ్య గొప్పదనాన్ని, ప్రజా సంకల్పాన్ని చాటి చెప్పిందని అభివర్ణించారు. "అమరావతి చరిత్ర శాశ్వతం, అందులో రైతులు చేసిన త్యాగం శాశ్వతం. అనేక కుట్రలను ఎదుర్కొని ప్రజా రాజధానిని సాధించుకున్నాం. ఇది ప్రజల విజయం" అని చంద్రబాబు ఉద్ఘాటించారు. ఈ బిల్లుకు సహకరించిన ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో పాటు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఒక్క వైసీపీ మినహా అందరూ అమరావతికి అండగా నిలిచారని గుర్తుచేశారు. గత ప్రభుత్వ తీరుపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "అమరావతిని శ్మశానం అన్నారు, కానీ ఇవాళ పార్లమెంటులో దానికి తిరుగులేని శాసనం చేశాం. రాజధానితో మూడు ముక్కలాట ఆడిన వాళ్లు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారు" అని విమర్శించారు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు



33 వేల ఎకరాలు ఇస్తే, ప్రజా వేదికను కూల్చి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇంత జరిగినా వైసీపీకి బుద్ధి రాలేదని, పార్లమెంటులో బిల్లుపై చర్చ జరుగుతుంటే వారి ఎంపీలు వాకౌట్ చేశారని, ప్రజలు ఆ పార్టీని బ్లాక్ అవుట్ చేయాలని పిలుపునిచ్చారు. వారి 'మావిగన్' అనే కొత్త ప్రతిపాదన అర్థం కాలేదని, వైసీపీవన్నీ బుద్ధిలేని వ్యాఖ్యలని, దుర్మార్గపు ఆలోచనలని దుయ్యబట్టారు.

**ఇది ప్రజా విజయం, రైతుల త్యాగం శాశ్వతం**

రాజధాని కోసం రైతులు, మహిళలు 1631 రోజుల పాటు చేసిన వీరోచిత పోరాటాన్ని చంద్రబాబు స్మరించుకున్నారు. నాడు ఉద్యమ శిబిరాలకు తాను సతీసమేతంగా వచ్చానని, రైతుల కష్టాలు చూసి తన భార్య భువనేశ్వరి చలించిపోయి తన చేతి గాజులను విరాళంగా ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. పవన్ కల్యాణ్ ముళ్ల కంచెలు దాటుకుని వచ్చి మద్దతు తెలిపారని, తాను స్వయంగా జోలె పట్టి విరాళాలు సేకరించానని చెప్పారు. శంకుస్థాపన ప్రదేశంలో చంద్రబాబు దంపతుల ప్రత్యేక

**పూజలు.. సాష్టాంగ ప్రణామం**

రాష్ట్రంలోని ప్రతీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అమరావతి సాక్షిగా హామీ ఇచ్చారు. "అమరావతి ఇక అన్‌స్టాపబుల్. ఇది అద్వితీయం, అజేయం, అజరామరం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. అనంతరం చంద్రబాబు దంపతులు ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని పరిశీలించారు. పవిత్ర మట్టి, జలాలు ఉన్న వేదిక వద్ద సాష్టాంగ ప్రణామం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి దీప హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమం రాజధాని చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోయింది.

# తెలుగులో తొలి ఎఐ చిత్రం... అంబ ద రివెంజ్

తెలుగు సినీ పరిశ్రమలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికే విధంగా.. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో రూపొందుతున్న తొలి ఫీచర్ ఫిల్మ్ 'అంబ' ద రివెంజ్' ప్రేక్షకుల ముందుకు రానుంది. సాంకేతిక విప్లవాన్ని తెరపైకి తీసుకువస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. హనుమాన్ విజయోత్సవం సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ చిత్రాన్ని నిర్మాత శ్రీకాంత్ రెడ్డి కుందూరు నిర్మిస్తుండగా.. రాణి మాడిసన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇక జయవర్ధన్ మాడి క్రియేటివ్ డైరెక్టర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. శ్రీ లలితకళా ఫిలిమ్స్, నక్క తోక ఫిల్మ్స్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. పౌరాణిక ఇతిహాసమైన మహాభారతంలోని శక్తివంతమైన పాత్ర అంబ కథను ఆధారంగా తీసుకుని ఈ చిత్రాన్ని వినూత్నంగా తెరకెక్కిస్తున్నారు. ఆధునిక సాంకేతికతతో పాటు ఏఐ టూల్స్ వినియోగంతో విజువల్స్, పాత్రల రూపకల్పన, కథన నిర్మాణం వంటి అంశాలను కొత్త శైలిలో ఆవిష్కరించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది.

---



## రామాయణ టీజర్ విడుదల



రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న సినిమా 'రామాయణ' ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. హనుమాన్ జయంతి సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు. రాముడి పాత్రలో రణ్‌బీర్ ఆకట్టుకుంటున్నారు. వీఎఫ్‌ఎక్స్ ఈ టీజర్‌కు హైలైట్ గా నిలిచాయి. సుమారు రూ.4000కోట్లతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. మొదటి భాగం దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రభాస్ ఆదిపురుష్ అంతగా ఆకట్టుకోలేక పోయిన తరవాత వస్తున్న ఈ సినిమాపై భారీగా అంచనాలు ఉన్నాయి. సీతగా సాయిపల్లవి నటిస్తుండగా, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. 'రామాయణ' ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై నటుడు రణ్‌బీర్ కపూర్ మీడియా మీట్‌లో మాట్లాడారు. ఇలాంటి అద్భుతమైన చిత్రాల్లో నటించాలని తాను అనుకున్నానని.. తన కల నెరవేరిందన్నారు. 2000లో విజువల్ ఆర్ట్స్‌కు సంబంధించి విదేశాల్లో శిక్షణ తీసుకున్నా. ఓసారి నా మిత్రుడు.. నువ్వు ఏం కావాలనుకుంటున్నావు? అమెరికాలోనే స్థిరపడి వర్క్ చేయాలనుకుంటున్నావా? అని అడిగాడు. మా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే సినిమాతో అమెరికా వస్తా అని బదులిచ్చా. ఈ సినిమాతో నా కల నెరవేరిందని రణ్‌బీర్ అన్నారు. ఇందులో నటించేందుకు మొదట తాను ఆసక్తి చూపించలేదన్నారు. తండ్రి అయ్యాక తన ఆలోచనా విధానంలో మార్పు వచ్చిందన్నారు. భయాన్ని వదిలి ధైర్యంగా ఈ సినిమాలో నటించేందుకు ముందుకొచ్చానని తెలిపారు.దీపావళి కానుకగా 'రామాయణ' తొలి భాగం ప్రేక్షకుల ముందుకురానుంది.

# రణబాలిలో ఇంటెన్స్ లుక్‌లో విజయ్

విజయ్ దేవరకొండ హీరోగా, రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ అనంతపురంలో శరవేగంగా జరుగుతోంది. అయితే, తాజాగా ఈ షూటింగ్ స్పాట్ నుండి ఒక వీడియో లీక్ అయింది. ఇందులో విజయ్ దేవరకొండ మునుపెన్నడూ చూడని విధంగా చాలా ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడు. లీకైన ఫుటేజీలో విజయ్ ఉగ్రరూపంతో కనిపిస్తున్నాడు. ముఖ్యంగా ఆయన డైలాగ్ డెలివరీ వాయిస్ మోడ్యులేషన్ పీక్స్‌లో ఉందనే చెప్పాలి. ఊర మాస్ డైలాగులు థియేటర్లలో విజిల్స్ వేయించడం ఖాయమనిపిస్తోంది. ఈ లీక్డ్ వీడియో చూస్తుంటే.. పవర్ ఫుల్ యాక్షన్స్ సీక్వెన్స్ తెరకెక్కిస్తున్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాలో విజయ్ బాడీ లాంగ్వేజ్, ఆ యాస ఆయన కెరీర్‌లోనే అత్యుత్తమంగా నిలుస్తాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. 'ట్యాక్సీవాలా' తర్వాత విజయ్-రాహుల్ సంకృత్యన్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. పైగా ఇందులో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. అయితే, లీకైన వీడియో చూసి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నప్పటికీ, చిత్ర బృందం మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మధ్య వస్తున్న సినిమాలన్నీ కూడా ఇలాంటి లీకుల బారిన పడుతున్నాయి. మేకర్స్ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న లీకుల బెడద తప్పడం లేదు. కానీ, రణబాలి లీక్ మాత్రం.. ఈసారి రౌడీ హీరో రష్మికతో కలిసి బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను కొట్టడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.



# డెకాయిట్ మూవీపై ప్రేక్షకుల్లో ఆసక్తి

## అడవి శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్

టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. షనీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా రివెంజ్ డ్రామా, రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ మేళవింపుగా రూపొందుతోంది. కథ, ట్రీట్‌మెంట్ పరంగా కొత్తదనం చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది.ఈ చిత్రంలో శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్ నటించడం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను సృష్టించాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఇక తాజాగా సినిమా ప్రమోషన్లలో భాగంగా అడివి శేష్ అభిమానులతో సోషల్ మీడియా ద్వారా ముచ్చటిస్తూ కీలక ప్రకటన చేశాడు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'డెకాయిట్' ట్రైలర్‌ను ఏప్రిల్ 4న విడుదల చేయనున్నట్లు ప్రకటించాడు. ఈ ట్రైలర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరుగుతాయని మేకర్స్ ధీమాగా ఉన్నారు.ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీలో కూడా ఈ సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్, బాలీవుడ్ దర్శకుడు-నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రల్లో కనిపించనుండటం విశేషం. వారి పాత్రలు కథకు బలాన్ని అందించనున్నాయని టాక్ వినిపిస్తోంది. సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందిస్తుండగా, టెక్నికల్‌గా కూడా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని చిత్ర యూనిట్ చెబుతోంది. అడివి శేష్ తన కెరీర్‌లో ఎప్పుడూ కంటెంట్ ఆధారిత సినిమాలతోనే గుర్తింపు పొందాడు. ఇప్పుడు 'డెకాయిట్'తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటాడా అన్న ఆసక్తి నెలకొంది. మొత్తానికి ట్రైలర్ రిలీజ్‌తో 'డెకాయిట్'పై ఉన్న హైప్ మరింత పెరగడం ఖాయం.




# కేరళ గడ్డపై గాన గంధర్వుడు.. పాలక్కాడ్‌లో ఎస్పీబీ విగ్రహావిష్కరణ

గాన గంధర్వుడు, దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేరింది. సంగీతానికి భాషతో సంబంధం లేదని నిరూపిస్తూ, కేరళ గడ్డపై ఆయన భారీ విగ్రహం కొలువుదీరింది. పాలక్కాడ్‌లోని వీటీ భట్ట తిరిప్పాడ్ కల్చరల్ సెంటర్‌లో ఎస్పీబీ 10 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆయన కుటుంబ సభ్యులు, ప్రముఖులు, అభిమానుల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ఎస్పీ బాలు కుమారుడు ఎస్పీ చరణ్, ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, గాయకులు మనో, చిత్ర, హరిహరన్, సుజాత మోహన్, విజయ్ ఏసుదాస్ సహా పలువురు సినీ సంగీత ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 'సంగీత మేఘం' పేరిట ఓ ప్రత్యేక సంగీత కార్యక్రమాన్ని నిర్వహించి, తమ గానంతో బాలుకు స్వర నివాళి అర్పించారు. ప్రముఖ శిల్పి ఉన్ని కణయ్ ఈ విగ్రహాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. గతంలో హైదరాబాద్‌లో ఎస్పీబీ విగ్రహ ఏర్పాటు విషయంలో ప్రాంతీయ వాదాలతో వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. అయితే, తెలుగు రాష్ట్రాలకు భిన్నంగా పరాయి రాష్ట్రమైన కేరళలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా బాలు విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ఆయన కీర్తికి దక్కిన నిజమైన గౌరవమని సంగీత ప్రియులు అభిప్రాయపడుతున్నారు. కళాకారుడికి హద్దులుండవని కేరళ ప్రజలు చాటి చెప్పారని




ప్రశంసిస్తున్నారు.16 భాషల్లో 40 వేలకు పైగా పాటలు పాడి గిన్నిస్ రికార్డు సృష్టించిన ఎస్పీబీ... నటుడిగా, సంగీత దర్శకుడిగా, డబ్బింగ్ ఆర్టిస్టుగా బహుముఖ ప్రజ్ఞ కనబరిచారు. 2020లో కరోనాతో ఆయన కన్నుమూసినప్పటికీ, తన గానంతో సంగీత ప్రియుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. కేరళలో ఈ విగ్రహావిష్కరణ ఆయన అజరామరమైన కీర్తికి నిదర్శనంగా నిలుస్తుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613